# Eenadu

## 273 ఉప సర్వేయర్ పోస్టుల భర్తీకి ఉత్తర్వులు

తెలంగాణ రాష్ట్రంలో సర్వే-భూమి రికార్డుల శాఖలో 273 ఉప సర్వేయర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ప్రత్యక్ష నియామకం కింద తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉప సర్వేయర్ ఉద్యోగాల భర్తీకి అనుమతిస్తూ ఆర్థిక శాఖ బుధవారం ఉత్వర్వులు జారీ చేసింది.

### *150 ఏఈఈ పోస్టుల భర్తీకి...*

తెలంగాణలోని సాగునీటి శాఖలో 150 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల (ఏఈఈల)నియామకానికి అనుమతిస్తూ రాష్ట్ర ఆర్థిక శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా వీరి నియామకం చేపట్టనున్నారు.